# యాకోబు, పేతురు, యోహాను ద్వారా వ్రాయబడిన పత్రికలు

## ముందుమాట

అపొస్తలుడైన యోహాను సహోదరులకు ఇలా చెప్పినాడు; "మీరు సత్యమెరుగని వారైనందున నేను వ్రాయలేదుగాని, మీరు దానిని ఎరిగియున్నందునను, ఏ అబద్ధ మును సత్యసంబంధమైనది కాదని యెరిగియున్నందునను మీకు వ్రాయుచున్నాను" 1 యోహాను 2:21. "అన్యదేశములయందు చెదిరియున్న పండ్రెండు గోత్రములవారికి" యేసుక్రీస్తు మరియు ఆత్మపూర్ణులైన ఆయన అపొస్తలుల ద్వారా బోధింపబడిన వేదాంతములు, నైతికతలు మరియు అభ్యాసములయందు వారికి విశ్వాసమున్నదని యాకోబు అనుకొనినాడు కాబట్టి వారికి వ్రాసినాడు: "నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానావిధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి" యాకోబు 1:2, 3. 2 పేతురు 1:3-9లో ఆయన సంక్షేపించిన శక్తివంతమైన ఆత్మీయ ఎదుగుదల ప్రణాళికలో పేతురు పత్రికలయొక్క గ్రహీతలు బాగా పాతుకుపోయినారని అతడనుకొని నాడు."కాబట్టి మీరు ఈ సంగతులను తెలిసికొని మీరంగీకరించిన సత్యమందు స్థిరపరచబడియున్నను, వీటిని గూర్చి ఎల్లప్పుడును మీకు జ్ఞాపకము చేయుటకు సిద్ధముగా ఉన్నాను" 2 పేతురు 1:12.

ఈ పత్రికలలో మనకర్థమిచ్చే విషయమేమిటో నిర్ణయించుటకు మనము ప్రయత్నించకముందు, మనము తెలిసికొనవలసినది: "ఈ అపొస్తలులలో ప్రతివారు మరియు పెద్దలు వారి దైవావేశ ప్రతులను ఎందుకు వ్రాసినారు?,"వారి సందేశము గ్రహీతల యొక్క ఏ ఉద్దేశమును నెరవేర్చినది?"అని మనమడుగుతాము. ప్రతి పాఠమును వృద్ధిచేయుటకు పత్రిక చదువుట కొరకైన వాఖ్యాన సందింపు చేయబడినది; కాబట్టి గ్రహీతలకు వారేమిచెప్పినారో దానిని ఎందుకు వ్రాసినారో గ్రంథకర్తలను మనముచెప్ప నిద్దాము. .

పేతురు తన పత్రిక యొక్క ఉద్దేశమును తిన్నగా తెలిపినాడు: "ప్రియులారా, ఈ రెండవ పత్రిక మీకిప్పుడు వ్రాయుచున్నాను. ... మీ అపొస్తలుల ద్వారా ఇచ్చిన ఆజ్ఞను మీరు జ్ఞాపకము చేసికొనవలెనను విషయమును మీకు జ్ఞాపకముచేసి, నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను" 2 పేతురు 3:1, 2. దేవుడు ఏర్పరచుకొనిన వారి సహవాసముపైకి దురాశాపరులైన అబద్ధ బోధకులు దండెత్తుటను గూర్చి దేవుని ఏర్పరచబడినవారిని హెచ్చరించిన తరువాత అతడు ఈ ప్రకటన చేసినాడు (2 పేతురు 2:1-3). యూదా పత్రిక పొందినవారికి ఈ పరిస్థితి ఇంతకుముందే సంభవించినది. "అంత్యదినములలో అపహాసకులు అపహ సించుచువచ్చి 'ఆయన రాకడను గూర్చిన వాగ్దానమేమాయెను?'" 2 పేతురు 3:4అని అడుగుతారని పేతురు వారికి జ్ఞాపకము చేసినాడు.

యోహాను తన మొదటి పత్రికలో "నా చిన్నపిల్లలారా" అని సంబోధించిన వారిలో ధైర్యము నింపుటకు ఉద్దేశము కలిగి యున్నాడు (1 యోహాను 2:28; 3:21; 4:17; 4:14). క్రీస్తు విరోధులు సహోదరులతో సహవాసము కలదని చెప్పుకొనినారు; అయితే, యోహాను వ్రాసే సమయమునకు, "ప్రియులు" సర్వసత్యము కలిగియున్నారో లేదో అని ఆచ్చర్యపడే స్థితిలో వారిని విడిచిబయటకు వెళ్ళినారు. ఇంకా వారు "అలా కనిపిస్తుంది" అను వారి డొసిటీసమ్ యొక్క తత్వజ్ఞానముతో కొంతమంది సభ్యులను బయటకు లాగుటకు ప్రయత్నిస్తున్నారు (1 యోహాను 2:18, 19, 26). వారికి తెలిసిన దానిని గూర్చి సంఘము వారి మొదటి ధైర్యమును కొంత కోల్పోయినట్లు కనిపిస్తుంది. యోహాను కూడ తన ఉద్దేశమును గూర్చి స్పష్టమైన ప్రకటన చేసినాడు: "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవముగలవారని తెలిసికొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను" 1 యోహాను 5:13.

యాకోబు తన పత్రికను ఎందుకు వ్రాస్తున్నాడో తెలుపు "ఒక చిన్న వాక్యము" కూడ వ్రాయలేదు. ఇలాంటి సందర్భము లో, గ్రంథకర్త పరిచయము చేసిన అంశములను ఆధారము చేసికొని మనము మన చారిత్రక విశ్లేషణ చేయవలెను. యాకోబు అనేక అంశములను పరిచయము చేయుటవలన, గ్రహీతలు ఎదుర్కొంటున్న, తనకు తెలిసిన సమస్యల పరిష్కారమునకు దైవిక ఆజ్ఞలను తెలుపుట అతని ఉద్దేశమని మనము ముగింపునకు రావచ్చును.

మొదటి శతాబ్దములో దేవుని ప్రజలు కలిగియున్న అదే ఆత్మీయ ఎదుగుదల సవాళ్ళను మనము కలిగియున్నామని క్రైస్తవులు నిశ్చయించుకొనవచ్చును. యేసుక్రీస్తు వలన పరిశుద్ధాత్మ ఆవేశపూర్ణులైన గ్రంథకర్తల ద్వారా దేవుడు వారితో మాట్లాడిన విధానములోనే, నేడు ఆయన తన పిల్లలతో మాట్లాడుచున్నాడు (2 పేతురు 1:20, 21). వేరువిధముగా ఆయన మనతో మాట్లాడడు; కాబట్టి, మొదట మనము ఈ పత్రికలు పొందిన గ్రహీతల చారిత్రక సందర్భములో దేవుని వాక్యము వినవలెను. దీనినే వాఖ్యానము-"వెదకుట" అంటాము. మనము మన వెదకుటలో, అసలు గ్రంథకర్త, గ్రహీతల యొక్క చారిత్రక మరియు సాహిత్యపరమైన సందర్భములో మనము దైవిక వేదాంతము, నీతి మరియు అభ్యాసము యొక్క అర్థమును తెలిసికొంటాము. అర్థప్రకాశము (హెర్మెన్యూటిక్స్) అనగా మన ప్రస్తుత అధ్యయనము కొరకు బైబిలు సాహిత్యమునకు వ్యాఖ్యాన సూత్రములను అన్వయించుట. వ్యాఖ్యానము (ఎక్సిజెసిస్) అనగా అప్పుడు లేఖనములు ఏ అర్థము ఇచ్చినవను దానిని గూర్చినది. అర్థప్రకాశము ఇప్పుడు అవి మనకు ఏ అర్థమును ఇస్తున్నవను దానిని గూర్చినది.